Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 12, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) శుక్రవారం, 05-07-2024
9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# అమరావతి ప్రజారాజధాని...

- అమరావతి ఉపాధి కల్పన, సంపద సృష్టి..పేదరిక నిర్మూలనకు కేంద్రం
- అమరావతి విధ్వంసం జగన్ తెలుగుజాతికి చేసిన ద్రోహం.
- విధ్వంస పాలనకు జగన్ ఒక కేస్ స్టడీ
- తెలంగాణకు హైదరాబాద్ లాగా...ఏపీకి అమరావతి సంపద కేంద్రం అయ్యేది
- ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేరుస్తాం...రాజధానిని పునర్నిర్మిస్తాం
- అమరావతిపై నమ్మకాన్ని మళ్లీ నిలబెడతాం..కేంద్ర సాయంతో ముందుకు సాగుతాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాజధాని అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం




**రాజధాని వార్తలు, అమరావతి:** "అమరావతి రాజధానిని విధ్వంసం చేసి తెలుగుజాతికి జగన్ తీరని అన్యాయం చేశారు. దేశ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిత్వం ఉన్న వారు తప్ప ఇంకెవరూ రాజధాని మార్పు నిర్ణయాన్ని తీసుకోరు. విధ్వంసానికి జగన్ ఒక కేస్ స్టడీ. మాకు రాజధాని లేదు అని చెప్పుకునేంత పాపం రాష్ట్ర ప్రజలు ఏం చేశారు.? రాష్ట్రంలో పుష్కలంగా వనరులు ఉన్నాయి...తెలివి తేటలు గల మానవ వనరులు ఉన్నాయి. పెట్టుబడుల కోసం ప్రపంచం వ్యాప్తంగా ఇక్కడికి వచ్చే అవకాశం ఉంది. అలాంటి రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు విధ్వంసంతో నాశనం చేశారు" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. వెలగపూడి సచివాలయంలో రాజధాని అమరావతిపై బుధవారం శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...

### రాష్ట్ర నడిబొడ్డున అమరావతి రాజధాని

"రాష్ట్ర విభజన జరుగుతుందని, ఇక్కడ రాజధాని కట్టాల్సి వస్తుందని ఎవరూ అనుకోలేదు. రాజధానికి ఏ పేరు పెడితే బాగుంటుదని ఆలోచిస్తున్నప్పుడు రామోజీరావు ఎంతో పరిశీలన చేశాక చరిత్ర సృష్టిస్తుందని అమరావతి పేరును సూచించారు. దానికి రాష్ట్ర ప్రజలంతా కూడా హర్షం వ్యక్తం చేశారు. రాజధాని శంకుస్థాపనకు ప్రతి గ్రామం నుండి నీరు, మట్టి తెచ్చాం. దేశంలోని అన్ని పవిత్రమైన ప్రదేశాల నుండి నీరు, మట్టిని కూడా తీసుకొచ్చాం. కొంతమంది అమరావతే రాజధానిగా ఎందుకు ఉండాలని అడుగుతున్నారు...కుప్పం వారికైనా...ఇచ్ఛాపురం వారికైనా సమదూరంగా అమరావతి ఉంటుంది. బుద్ధి ఉన్న ఏ వ్యక్తీ అమరావతి రాజధానిని వ్యతిరేకించరు. రాజధానికి రెండు వైపులా 12 చొప్పున పార్లమెంట్ లు ఉన్నాయి. విభజన అనంతరం శివరామృష్ణ కమిటి రాష్ట్రంలో పర్యటిస్తే...కృష్ణా, గుంటూరు లేదా ఆ రెండు జిల్లాల మధ్య రాజధాని ఉండాలని ఎక్కువ మంది తమ అభిప్రాయాలను చెప్పారు. అప్పటికే రూ.15 వేల కోట్లు ఆర్థిక లోటు ఉంది. సైబరాబాద్ నిర్మాణ అనుభవంతో అమరావతిని నిర్మించాలని ఆలోచించాం. హైదరాబాద్ కు నాడు సరిగా కరెంట్, నీళ్లు లేవు...రానురాను అన్నీ కలిసొచ్చాయి. ఎంతో మంది ప్రయత్నించినా వీలుపడని కృష్ణా జలాలను హైదరాబాద్ కు తీసుకొచ్చాం. 14 రోజుల పాటు అమెరికాలో తిరిగి ఐటీ గురించి వివరించి పరిశ్రమలు తీసుకొచ్చాం. పెద్దపెద్ద ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకొచ్చాం. నా హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, ఎయిర్ పోర్టులకు భూములు ఇచ్చిన వారు సంతృప్తిగా ఉండేలా చేశా. అమరావతికి ల్యాండ్ పూలింగ్ సాధ్యమవుతుందా అని అనుమానపడ్డాం. కానీ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 34,400 ఎకరాలను రైతులు ముందుకొచ్చి ఇచ్చారు. పదేళ్ల పాటు రైతులకు కౌలు ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ కూలీలకు నెలకు రూ.2,500 పెన్షన్ అందించాం...ఈ నెల 1వ తేదీనే దాన్ని రూ.5000కు పెంచి అందించాం. రాష్ట్ర భవిష్యత్తును ఆకాంక్షించే ఎవరైనా సరే అమరావతిని రాజధానిగా ఒప్పుకోవాల్సిందే." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఉద్యోగ కల్పనకు నిలయంగా రాజధాని రూపకల్పన

"రోడ్లు, ఇతర నిర్మాణాలకు 27,885, రిటర్నబుల్ ప్లాట్ల కింద 11,826, ఇతర అవసరాలకు 14,037 ఎకరాలు పోను ప్రభుత్వం వద్ద 8,274 ఎకరాలు ఉంటుంది. ప్రభుత్వం వద్దనున్న భూమిని విక్రయించి కూడా రాజధాని నిర్మాణం చేయొచ్చని ఆలోచించాం. కేంద్ర ప్రభుత్వం కేపిటల్ గెయిన్ మినహాయింపు ఇచ్చింది. రూ.2,500 కోట్లు ఇవ్వడానికి కేంద్రం ఒప్పుకుని రూ.1500 కోట్లు కూడా అందించింది. రాష్ట్రం నడిమధ్యలో రాజధాని ఉండాలని నాడు అసెంబ్లీలో జగన్ అన్నారు. నేను ఇల్లు కట్టుకున్నా...మీరు కట్టుకోలేదు అని నన్ను అన్నారు. కానీ తర్వాత ఏం నిర్ణయాలు తీసుకుని ఎలా మాటలు మార్చారో అంతా చూశాం. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకుతో పాటు ఏఐఐబీ, జెఐసీఏ వంటి సంస్థలు ఆర్థిక తోడ్పాటుకు ముందుకు వచ్చాయి. సింగపూర్ తో ఎంఓయూ కుదుర్చుకున్నాం. మొదట సీఆర్డీయే మాస్టర్ ప్లాన్, తర్వాత రాజధాని మాస్టర్ ప్లాన్ ను సింగపూర్ అందించింది. నవ నగరాలకు రూపకల్పన చేసి మాస్టర్ ప్లాన్ అందించారు. దేశంలోనే స్మార్ట్ సిటీగా, ప్రపంచ స్థాయి నగరంగా ఆర్థిక రాజధానిగా అమరావతి విజన్ రూపొందించాం. పరిశ్రమలతో పాటు ఉద్యోగాల కల్పన కేంద్రంగా నిర్ణయించాం. నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా ఉండాలని రూపొందించాం. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ తో పాటు అన్ని విభాగాలు ఒక చోట ఉండాలని మాస్టర్ ప్లాన్ లో నిర్ణయించాం. ఇందులో పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాం. ఏ సిటీకి కి.మీ మేర నదుల అవకాశం లేదు...కానీ అమరావతికి ఉంది. రెండు నదులను అనుసంధానం చేసే కాన్సెప్ట్ తో రూపకల్పన చేశాం. రూ.51,687 కోట్లతో రాజధానులకు అంచనా వేసి రూ.41,170 కోట్లకు టెండర్లు పిలిచాం. అప్పటికి జరిగిన నిర్మాణాలకు గాను రూ.4,318 కోట్లు బిల్లులు చెల్లించాం...రూ.1,268 కోట్లు ఇప్పటికీ పెండింగులో ఉన్నాయి." అని సీఎం చంద్రబాబు వివరించారు.

### అధికారంలోకి రాగానే విధ్వంసం ప్రారంభం

"2019లో అధికారంలోకి రాగానే విధ్వంసం ప్రారంభించారు. కనీసం నిబంధనలు కూడా పాటించకుండా ప్రజావేదికను కూల్చేశారు. తర్వాత మూడు రాజధానులు ప్రకటించారు. జీఎన్.రావు, బోస్టన్ కమిటీ అంటూ ఎన్ని విన్యాసాలు చేయాలో అన్నీ చేశారు. ప్రజావేదిక శిధిలాలను తొలగించవద్దని ఇప్పుడు అంతా చెప్తున్నారు. అది చూస్తే ప్రతి ఒక్కరిలో గత ప్రభుత్వ విధ్వంసం గుర్తుకురావాలి. 1631 రోజుల పాటు రాజధానికి భూములిచ్చిన రైతులు పోరాటం చేశారు. జగన్ నిర్ణయంతో రైతులు రోడ్డున పడ్డారు. తిరుపతి యాత్రకు వెళితే ఉండటానికి మండపాలు ఇవ్వకుండా వేధించారు. అరసవెల్లి యాత్రకు వెళితే దాడులు చేసి మధ్యలోనే నిలిపేయించారు." అని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### అధికారంలోకి రాగానే నిర్మాణాలకు గ్రహణం

"గత పాలకులు అధికారంలోకి రాగానే రాజధానిలో అన్ని నిర్మాణాలను మధ్యలోనే నిలిపేశారు. వ్యవసాయ కూలీలకు అందించాల్సిన పెన్షన్లు, రైతులకు ఇవ్వాల్సిన కౌలు నిలిపేశారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేశారు. రూ.వెయ్యి కోట్లు గ్రాంట్ రాకుండా కేంద్రానికి తప్పుడు ఫిర్యాదులు చేశారు. సింగపూర్ కన్సార్టియంపైనా ఆరోపణలు చేశారు. 14 ఎకరాల్లో 12 టవర్లతో నిర్మాణం తలపెట్టిన హ్యాపీ నెస్ట్ ను నాశనం చేశారు. అది పూర్తైతే ప్రభుత్వానికి రూ.57.37 కోట్లు ఆదాయం వచ్చేది..ముమ్ముందు రూ.885 కోట్లకు పెరిగేది. కానీ దాన్ని కూడా నాశనం చేయడంతో ఇప్పుడు రూ.164.5 కోట్లు నష్టం, రాజధాని పరిధిలోని రోడ్లు, బిల్డింగులు డ్యామేజ్ అయ్యాయి" అని సీఎం చంద్రబాబు వివరించారు.

### దెబ్బతిన్న రాష్ట్ర బ్రాండ్

"గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంసంతో రాజధాని నిర్మాణం ఖర్చు పెరిగింది. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ బాగా దెబ్బతింది. పెట్టుబడి దారుల్లో నమ్మకం సన్నగిల్లింది. వెల్త్ జనరేషన్ పెరగలేదు. చిన్నపాటి ఉపాధికి కూడా పక్కరాష్ట్రానికి వెళ్లాల్సి వచ్చింది. అన్ని రంగాలు రివర్స్ అయ్యాయి. నిధులు ఇవ్వకపోవడంతో మధ్యలో ఉన్న పనులు పూర్తవ్వలేదు. రెవెన్యూ ఆదాయం తగ్గిపోయింది. చివరకు రోడ్లను కూడా వదలకుండా తవ్వుకుపోయారు. ఏపీలో భూముల విలువ కూడా తగ్గిపోయింది. హైకోర్టు, హెచ్ఓడీ, సచివాలయాలకు సంబంధించిన ఐకానిక్ పునాదులు అన్నీ నీళ్లలో ముంచారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాలు పూర్తి చేయలేదు. గెజిటెడ్ అధికారులు, మంత్రులు, జడ్జిల కోసం నిర్మించతలపెట్టిన వాటిని కూడా అర్థాంతరంగా నిలిపేశారు. 2019లో ఎక్కడున్న పనులు ఐదేళ్ల పాటు అక్కడే ఉన్నాయి." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### జగన్ విధ్వంసాన్ని ప్రజలు మర్చిపోకూడదు

చరిత్ర తలచుకుంటే బాధగా ఉంది. చేసిన కష్టం వృధా అయింది. అది చూస్తే మనసు నిగ్రహం చేసుకోలేని పరిస్థితి. ఇది తెలుగుజాతికి చేసిన ద్రోహం. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రం నిలబడాలని పని చేశాం. పదేళ్లుగా రాజధాని లేదు. ఉమ్మడి రాజధాని కాలం కూడా అయిపోంది. పెట్టుబడిదారులు నమ్మకాన్ని కోల్పోయారు. సింగపూర్ ప్రతినిధులు వస్తారో రారో తెలీదు. ఈ దుర్మార్గులు మళ్లీ వస్తే తమ పరిస్థితి ఏంటో అన్న ఆలోచనలో పారిశ్రామిక వేత్తలు ఉన్నారు. ఒక వ్యక్తి అధికారాన్ని తీసుకుని భావితరాల భవిష్యత్తును నాశనం చేశారు. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం మనది. వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. ఇలాంటి వ్యక్తికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా.? నన్ను ఇబ్బందులు పెట్టారని నేను మాట్లాడలేదు. జగన్

### విధ్వంసాన్ని ప్రజలు మర్చిపోకూడదు.

బూడిద చేసిన ప్రాంతం నుండే బంగారు భవిష్యత్తుకు నాంది

"రాష్ట్ర అభివృద్ధిపై ప్రజలకు కూడా నమ్మకం రావాలి...అప్పుడే రాష్ట్రం నిలబడుతుంది. గత పాలకులు బూడిద చేసిన ప్రాంతం నుండే బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతాం. ప్రజా రాజధాని ఏ ఒక్కరి కోసం కాదు. ఉపాధి కల్పన, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన అమరావతి వల్లే సాధ్యం అవుతుంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల వారికి ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ప్రతి పంచాయతీ సంక్షేమానికి రాజధాని నిక్షేపంలా ఉంటుంది. ప్రతి తెలుగుబిడ్డ గర్వించే ప్రపంచస్థాయి నగరం అమరావతి ఉండాలన్న లక్ష్యంతో పని చేశాం. నాది అమరావతి అని చెప్పుకునేలా ప్రణాళిక రూపొందించాం. మాస్టర్ ప్లాన్ లో మార్పులు లేవు...ఇదే మాస్టర్ ప్లాన్ ను కొనసాగిస్తాం. ఇక్కడ భూములమ్మిన వారు ఇతర ప్రాంతాల్లో భూములు కొంటే అక్కడ కూడా విలువ పెరుగుతుంది...సైక్లింగ్ విధానం నడుస్తుంది. ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరిగి ఉంటే ప్రభుత్వానికి కూడా పన్నులు, జీఎస్టీ రూపంలో రూ.20 వేల కోట్లకు పైగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. విట్, ఎస్ఆర్, అమృత్ లాంటి యూనివర్సిటీల్లో పేద పిల్లలు చదువుకుంటే కోట్ల ప్యాకేజీతో ఉద్యోగాలు వస్తాయి. రాజధాని పునర్నిర్మాణంపై కేంద్రంతో కూడా మాట్లాడతాం. అమరావతి ప్రాంతాన్ని ఏ దుష్టశక్తి అడ్డుకోవద్దని వేడుకున్నా...కానీ ఐదేళ్లు ఇబ్బంది పడ్డాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.లి

వ్యవస్థలు ఇంత పతనానికి చేరడాన్ని ఎప్పుడూ చూడలేదు

### "రాజధాని పనులు ఎక్కడ ఆగాయో అక్కడి నుండే పనులు ప్రారంభిస్తాం తప్ప...వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదు.

న్యాయ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎక్కడో ఉన్న వారిని తీసుకొచ్చి సెంటు పట్టాలని డ్రామాలాడారు...ఇల్లు లేని వారికి వారి ప్రాంతాల్లోనే ఇల్లు కట్టిస్తాం. మా కూటమిపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. 4వ సారి సీఎంగా బాధ్యతలు చేపట్టాను...కానీ ఎప్పుడూ ఇంతలా వ్యవస్థలు పతనావస్థకు చేరిన సందర్భం చూడలేదు. మంగళగిరిలో నిర్మించిన ఎయిమ్స్ కు కూడా నీళ్లివ్వకుండా గత ప్రభుత్వం వేధించింది. పడకల పెరుగుదలకు అవరోధం ఏర్పడి ఆసుపత్రిలో ఓపీలు కూడా తగ్గాయి." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

RAJADHANIVARTALU.COM
9440662699

# రాష్ట్రాలకు బిగ్ అలర్ట్.. విస్తరిస్తున్న మరో మహమ్మారి..



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**

కరోనా మహమ్మారి పోయిందనుకుంటే.. మరో మహమ్మారి జనాలను వెంటాడుతోంది. తాజాగా జికా వైరస్ ప్రజలను హడలెత్తిస్తోంది. వేగంగా వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్‌తో అనేక మంది ప్రజలు బాధితులుగా మారుతున్నారు. దీంతో అలర్ట్ అయిన కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. జికా వైరస్ వ్యాప్తిపై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. మహారాష్ట్రలో జికా వైరస్ కేసులు భారీగా నమోదవుతున్నాయి. దీంతో రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జికా వైరస్ వ్యాప్తిపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. ఆస్పత్రులలో ఒక నోడల్ అధికారిని నియమించాలని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేసింది కేంద్ర ప్రభుత్వం. అదే విధంగా నివాస ప్రాంతాలు, కార్యాలయాలు, పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, సంస్థలు, తదితర ప్రాంతాలలో నియంత్రణ కార్యకలాపాలను కట్టుదిట్టం చేయాలని సూచించింది.

### భయపెట్టిస్తున్న జికా వైరస్..

జికా వైరస్ దేశాన్ని హడలెత్తిస్తోంది. దేశంలో 2016లో గుజరాత్‌లో బయటపడిన మొదటి జికా కేసు.. క్రమంగా తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, కర్నాటకతో సహా అనేక రాష్ట్రాలకు వ్యాపించింది. మంగళవారం నాడు మహారాష్ట్రలో ఏకంగా 8 జికా వైరస్ కేసులు నమోదయ్యాయి. పూణెలో 6, కొల్హాపూర్, సంగమ్నేర్‌లో ఒక్కొక్కటి కేసులు నమోదు అయ్యాయి.

### ఇదెలా వ్యాపిస్తుంది..

జికా వైరస్ డెంగ్యూ, చికున్‌గున్యా వ్యాప్తికి కారణమయ్యే ఏడిస్ దోమల ద్వారా సంక్రమిస్తుంది. ఇది ప్రాణాంతకమైన వ్యాధి కానప్పటికీ.. గర్భిణీ స్త్రీలపై ప్రభావం చూపుతుంది. గర్భిణీ స్త్రీలకు జికా వైరస్ సోకినట్లయితే.. ఆ స్త్రీలకు జన్మించిన శిశువులలో జికా మైక్రోసెఫాలీ (తగ్గిన తల పరిమాణం)తో జన్మించే అవకాశం ఉంది. ఇది ఆందోళనకర పరిస్థితిని కల్పిస్తుంది. అందుకే జికా వైరస్‌కు సంబంధించిన లక్షణాలు ఏమైనా కనిపించిన వెంటనే.. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఎల్‌డిఎస్‌పి), నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీజెస్ కంట్రోల్ (ఎన్‌సివిబిడిసి)కి నివేదించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది.

### అవగాహన కార్యక్రమాలు..

జికా వైరస్ వ్యాప్తిపై ప్రజల్లో సహజంగానే ఆందోళనలు నెలకొంటాయి. ఈ నేపథ్యంలో.. ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఇందుకోసం మెయిన్ స్ట్రీమ్ మీడియా, సోషల్ మీడియా తదితర సాధనాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. జికా వైరస్ ఇన్‌ఫెక్షన్ చాలా సందర్భాల్లో లక్షణ రహితంగా ఉంటుంది. అయితే, మైక్రోపాలీతో సంబంధం కారణంగా అలర్ట్‌గా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

### జికా వైరస్ లక్షణాలు, ప్రమాదాలు..

ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ప్రకారం.. జికా వైరస్ లక్షణాల్లో సాధారణంగా దద్దుర్లు, జ్వరం, కీళ్ల నొప్పులు, తలనొప్పి ఉంటాయి. ఇవి కొంతకాలం పాటు ఉంటాయి. జికా సోకిన గర్భిణీ స్త్రీలు గర్భం కోల్పోవడం, నవజాత శిశువులలో పుట్టుకతో వచ్చే వైకల్యాలు వంటి సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.

### జికా వైరస్ ఇన్ఫెక్షన్ లక్షణాలు..

జ్వరం: సాధారణంగా తక్కువ స్థాయి జ్వరం.. 102ళీ%ఫీ (38.9ళీజ%) కంటే తక్కువ ఉంటూ.. తరచుగా వస్తుంటుంది. ఇది ప్రారంభ లక్షణాలలో ఒకటి.

దద్దుర్లు: మాక్యులోపాపులర్ దద్దుర్లు, ఎరుపు రంగు మచ్చలు, ముఖంపై గడ్డలు అవుతుంటాయి. శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తాయి. దురదగా ఉంటుంది.

కీళ్ల నొప్పి: చేతులు, కాళ్లు నొప్పి, వాపు, కొన్నిసార్లు కండరాల నొప్పి కూడా ఉంటుంది.

కండ్లకలక (ఎరుపు కళ్ళు): ఎరుపు, కళ్లలో మంట ఉంటుంది.

కండరాల నొప్పి: సాధారణ కండరాల నొప్పులు, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే నొప్పులు ఉంటాయి.

తలనొప్పి: తేలికపాటి నుండి మితమైన తలనొప్పి ఉంటుంది. సాధారణంగా ఇతర లక్షణాలతో కూడి ఉంటుంది.

అలసట: ఇతర లక్షణాలు తగ్గిన తర్వాత కూడా సాధారణ అలసట, శక్తి లేకపోవడం.

కడుపు నొప్పి: సాధారణం కడుపు నొప్పి, పొత్తికడుపులో అసౌకర్యం, ఒక్కోసారి ఎక్కువ నొప్పి కూడా కలుగుతుంది.

వాంతులు: వికారం, అప్పుడప్పుడు వాంతులు, నిర్జలీకరణం, బలహీనతకు కారణమవుతుంది.

### నివారణ చర్యలు..

జికా వైరస్ వ్యాప్తి నివారణలో భాగంగా దోమల వ్యాప్తిని నివారించాల్సి ఉంటుంది. ఫాగింగ్, పొగ ద్వారా దోమలను నియంత్రించాల్సి ఉంటుంది. జికా వైరస్ లక్షణాలను ముందస్తుగా గుర్తించాల్సి ఉంటుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి. పొడవాటి స్లీవ్‌లు, ప్యాంటు ధరించాలి. దోమ కాటును నివారించడానికి దోమ తెరలను ఉపయోగించాలి.

### జికా వైరస్ ఇన్ఫెక్షన్ చికిత్స, నిర్వహణ..

జికా వైరస్‌కు నిర్దిష్ట యాంటీ వైరల్ చికిత్స లేదు. కేవలం నిర్వహణ ద్వారానే దీని నుంచి ఉపశమనం పొందవచ్చు.

విశ్రాంతి, హైడ్రేషన్: శరీరానికి ఇన్ఫెక్షన్‌తో పోరాడడంలో సహాయపడటానికి బాగా విశ్రాంతి తీసుకోవాలి. హైడ్రేటెడ్‌గా ఉండాలి.

నొప్పి ఉపశమనం: నొప్పి నివారణ మందులు జికా వైరస్ సంక్రమణతో సంబంధం ఉన్న తలనొప్పి, కండరాల నొప్పి వంటి లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతాయి.

లక్షణాలు తీవ్రంగా ఉంటే.. వెంటనే వైద్యులను సంప్రదించి ట్రీట్‌మెంట్ తీసుకోవాలి.

# 100 రోజుల కార్యాచరణ...

- 100 రోజుల కార్యాచరణ కింద 3నెలల్లో 1.28 లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యం
- వచ్చే మార్చి నాటికి నిర్మాణంలో ఉన్న8.02 లక్షల గృహాలను పూర్తి చేస్తాం
- నిర్మాణ దశలో ఉన్న 6.08 లక్షల ఇళ్ళ స్టేజ్ కన్వర్షన్కు నిర్ణయం
- లే అవుట్ల అభివృద్ధికి ఫ్లై యాష్ వినియోగించేందుకు చర్యలు
- ప్రతినెలా గృహ నిర్మాణ పథకాలపై అధికారులతో సమీక్ష
- రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార శాఖామాత్యులు కె.పార్థ సారధి



**రాజధాని వార్తలు, అమరావతి:**

కార్యాచరణ ప్రణాళిక కింద వచ్చే మూడు మాసాల్లో లక్షా 28వేల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖామాత్యులు కె.పార్థ సారధి వెల్లడించారు.ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖపై అన్ని జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లు,ఎస్ఇ,ఇఇలు ఆశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు.అనంతరం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎన్.చంద్రబాబు నాయుడు అన్ని ప్రభుత్వ శాఖలు 100 రోజుల కార్యాచరణను రూపొందించుకోవాలన్న ఆదేశాలకు అనుగుణంగా గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 100 రోజుల కార్యాచరణ కింద రానున్న మూడు మాసాల్లో 1.28 లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు పునరుద్ఘాటించారు.ఇందుకుగాను 2వేల 520 కోట్ల రూ.లన ఖర్చు చేయనున్నట్టు మంత్రి పార్ధసారధి తెలిపారు.

అంతేగాక రాష్ట్రంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 8.02 లక్షల గృహాలను వచ్చే మార్చి నెలాఖరుకు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు మంత్రి పార్ధసారధి చెప్పారు.అదే విధంగా నిర్మాణ దశలో ఉన్న 6.08 లక్షల గృహాల స్టేజ్ కన్వర్సన్ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు.గృహ నిర్మాణాలు జరిగే లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి విశాఖపట్నం, విజయవాడ,నెల్లూరు,రాయల సీమల్లోని ధర్మల్ పవర్ స్టేషన్ల నుండి వచ్చే ఫ్లై యాష్ వినియోగించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి పార్ధసారధి పేర్కొన్నారు.అదే విధంగా ఆప్షన్-3 కింద నిర్మాణంలో ఉన్న గృహాలకు సంబంధించిన సమస్యలపై ముఖ్యమంత్రి వర్యులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతంగా పూర్తి చెయ్యటానికి అధికారులందరూ కృషి చెయ్యాలని ఆదేశించామని మంత్రి పార్ధ సారధి చెప్పారు.గృహ నిర్మాణాలకు సంబంధించి ఈనెలాఖరు లోగా రీకన్సిలేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు.అంతేగాక ఇకమీదట ప్రతి నెలా గృహ నిర్మాణాల ప్రగతిని అధికారులతో సమీక్షించడం జరుగుతుందని అన్నారు.

### రాష్ట్రంలోని పేదలందరికీ సొంతిటి కలన సాకారం చేస్తాం...

అంతకు ముందు రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో జరిగిన గృహ నిర్మాణశాఖ సమీక్షలో గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని ఆదిశగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అర్హులందరికీ గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందని కావున గృహ నిర్మాణాలను వేగవతంగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా 2015 లో ప్రారంభమైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,(అర్బన్) పథకం క్రింద జిల్లాల్లో గృహ నిర్మాణాల ప్రగతిని,రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణాల వంద రోజుల ప్రణాళికపై నియోజక వర్గాల వారీగా మంత్రి సమీక్షించారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.గృహ నిర్మాణ శాఖలో ఉన్న ఖాళీలను ప్రస్తావిస్తూ పదోన్నతుల ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని,క్రింది స్థాయి ఖాళీలను జిల్లాల నుంచి లేదా డిప్యుటేషన్ ద్వారా భర్తీ చేయాలని ఉన్నతాధికారులకు సూచించారు.గృహ నిర్మాణ పథకాల అమలుకు సిబ్బంది కొరత లేకుండా చూడాలని మంత్రి పార్ధ సారధి అధికారులకు స్పష్టం చేశారు.

ఈసమావేశంలో ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్,ప్రత్యేక కార్యదర్శి మైదీన్ దివాన్,ఎండి గిరీషా,పిడిలు,ఎస్ఇలు,ఇఇలు తదితర అధికారులు పాల్గొన్నారు.

rajadhanivartalu.com

# రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడలు తీర్చిదిద్దుతాం-పరిశ్రమల మంత్రి టీజీ భరత్



గన్నవరం/బాపులపాడు: మల్లవల్లి, వీరపనేనిగూడెం పారిశ్రామిక వాడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అతిపెద్ద పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రి టీజీ భరత్ అన్నారు.

బుధవారం మంత్రి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ అధికారులతో కలిసి గన్నవరం మండలం మల్లవల్లి, బాపులపాడు మండలం వీరపనేని గూడెం పారిశ్రామిక వాడలను సందర్శించి పారిశ్రామికవేత్తలతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మంత్రి మాట్లాడుతూ ఈ రెండు పారిశ్రామిక వాడల్లో విద్యుత్తు కోతల వల్ల ఆయా పరిశ్రమల్లో ఉత్పత్తికి ఆటంకం కలుగుతున్నదని, తద్వారా నష్టం వాటిల్లుతున్నదని పారిశ్రామికవేత్తలు మంత్రికి వివరించారు. వెంటనే మంత్రి విద్యుత్ అధికారులను పిలిచి సమస్య కారణాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ స్టేషన్లో సిబ్బంది కొరత సమస్య పరిష్కరించాలని, విద్యుత్తు నిర్వహణ పక్కాగా నిర్వహించి కోతలు లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ సమస్య పునరావృతం కారాదని హెచ్చరించారు. పరిశ్రమలకు విద్యుత్తు సరఫరా చాలా ముఖ్యమని పారిశ్రామికవేత్తగా పరిశ్రమ దారుల సమస్యలు తనకు తెలుసని అన్నారు. అశోక్ లేలాండ్ వంటి పెద్ద పారిశ్రామిక బ్రాండెడ్ సంస్థలు వస్తున్నాయని తెలిపారు. పారిశ్రామి వాడలలో బస్సు షెల్టర్, పోలీస్ పికెట్ వంటి కనీస వసతులు లేకపోవడం శోచనీయమని, వెంటనే ఏర్పాటు చేయాలని పారిశ్రామికవేత్తలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. నీటి సమస్య పరిష్కరించాలన్నారు. ఏపీని అభివృద్ధి రోల్ మోడల్ గా చేయాలని ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు.

మల్లవల్లి, వీరపనేని గూడెం పారిశ్రామిక వాడల గుర్తింపునకు ప్రవేశ ద్వారాలను నిర్మించాలని, సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, పారిశ్రామిక వాడల చుట్టూ కంచె/ ప్రహరీ నిర్మించాలని, డ్రైనేజీ వ్యవస్థ పక్కాగా ఏర్పాటు చేయాలని, గ్రీన్ జోన్ ఏర్పాటు చేసి గ్రీనరీ అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కు, అధికారులకు సూచించారు.


గన్నవరం శాసనసభ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ మల్లవల్లి పారిశ్రామిక వాడ ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి సహకారంతో రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ పారిశ్రామిక వాడల్లో భూ సమస్యలు కనీస వసతుల కల్పన, తదితర అంశాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం మంత్రి, శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ అశోక్ లేలాండ్ ప్రతినిధులతో కలిసి అశోక్ లేలాండ్ లేఔట్ సందర్శించారు.

గుడివాడ ఆర్డీఓ పి పద్మావతి, ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వివేక్, జోనల్ మేనేజర్ సీతారాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, విద్యుత్తు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

BUY / SELL RAJADHANI AMARAVATI PLOTS- 9440662699





https://vitap.ac.in



# అందరికీ అందుబాటులో ఉచితంగా ఇసుక

- మూడు మాసాల్లో ఉచిత ఇసుక పాలసీని రూపొందిస్తాం
- నిర్మాణ రంగాన్ని పునరుద్ధరిస్తాం, అందరికీ ఉపాధికల్పిస్తాం
- రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి: రానున్న మూడు మాసాల్లో ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా నిర్మాణ రంగాన్ని పునరుద్ధరించి, ఆ రంగంపై ఆధారపడిన కార్మికులు అందరికీ పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. ఇందుకై రానున్న మూడు మాసాల్లో మార్గదర్శకాలను రూపొందించి పటిష్టమైన ఉచిత ఇసుక విధానాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానం వల్ల రాష్ట్రంలో నిర్మాణ రంగమంతా కుదేలు అయిందని, ఆ రంగంపై ఆధారపడ్డ 40 రంగాలకు చెందిన కార్మికులు రోడ్డున పడటం జరిగిందన్నారు. ప్రైవేటు ఏజెన్సీలకు గత ప్రభుత్వం ఇసుకను అమ్ముకోవడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునే అంశంపైనే దృష్టి సారించడం వల్ల కోట్లాది మంది కార్మికులు ఎంతగానో నష్టపోయారన్నారు. అటు వంటి పరిస్థితులు రాష్ట్రంలో పునరావృతం కాకుండా ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి నిరంతరాయంగా నిర్మాణ రంగం కొనసాగేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానాన్ని నిలుపుదల చేయడంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం వర్షాకాలం అవ్వడం వల్ల సెప్టెంబరు లోపు రీచ్ ల నుండి ఇసుక త్రవ్వకాలకు వీలుండదన్నారు. రానున్న పది పదిహేను రోజుల్లోపు రాష్ట్రంలో అధికారికంగా, అనధికారికంగా ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లను గుర్తించి వాటిల్లో అందుబాటులో ఉన్న ఇసుకను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. రానున్న మూడు మాసాల పాటు దాదాపు కోటి టన్నుల ఇసుక అవసరం అవుతుందని అంచనావేయడం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్ల నుండి ఇసుక రవాణా చేసే వాహనాల చార్జీలను కూడా నియంత్రించి అతి తక్కువ చార్జీలకే ఇసుక రవాణా అయ్యే విధంగా, ఇసుక బ్లాక్ మార్కెటింగ్ కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఖరీఫ్ సాగు ప్రణాళిక, సాగునీటి విడుదల పై సిఎం చంద్రబాబు నాయుడు రివ్యూ

- వ్యవసాయం, జలవనరుల శాఖలపై సిఎం సమీక్ష
- సాగునీటి విడుదల షెడ్యూల్ ను ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు
- ప్రభుత్వ సాయం, సబ్సిడీలతో రైతుల సాగు ఖర్చులు తగ్గించాలి.
- రైతులకు మళ్లీ పాత పంటల భీమా విధానం తీసుకువస్తాం
- సచివాలయంలో ఉండే ఐఏఎస్ అధికారులు పొలాలకు, రైతుల వద్దకు వెళ్లాలి.... రైతులకు భరోసా కల్పించాలి
- గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేసింది..మళ్లీ వ్యవస్థలు గాడిన పడాలి
- సిఎం నారా చంద్రబాబు నాయుడు

అమరావతి: రాష్ట్రంలో ఖరీఫ్ పంటల సాగులో వ్యవసాయ శాఖ సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో సాగు, పంటలకు నీటి విడుదల అంశాలపై అగ్రికల్చర్, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి వనరులను సక్రమంగా నిర్వహించి సాగునీటి కొరత అనేది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు.

- సమీక్షలో అధికారులు సాగునీటి విడుదల ప్రణాళికను ముఖ్యమంత్రికి వివరించారు. గోదావరి డెల్టాకు జూన 1 నీరు విడుదల చేశామని...ఈ రోజు పట్టిసీమ, పుష్కర, తాటిపూడి, పురుషోత్తం పట్నం ద్వారా నీటి విడుదల మొదలుపెట్టినట్లు తెలిపారు. పులిచింతలలో నీటి లభ్యత లేదని....పట్టిసీమ ద్వారా వచ్చే నీటి ద్వారానే కృష్ణా డెల్టాకు సాగునీరు ఇస్తామని తెలిపారు. ఈ సీజన్ లో వర్షాలు బాగున్నాయని జూన్ నెలలో హీట్ వేవ్ ఉన్నా...ప్రస్తుతం వర్షాలు ఆశించిన స్థాయిలో ఉన్నాయని చెప్పారు. 45 మండలాల్లో మాత్రమే వర్షపాతం లోటు ఉందని...రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే సరాసరి 50 శాతం అదనపు వర్షపాతం నమోదు అయ్యిందని వివరించారు. ఈ సీజన్ లో ఇప్పటి వరకు 4,14,490 లక్షల ఎకరాలు సాగు జరగాల్సి ఉండగా 3,04,604 ఎకరాల సాగు జరిగిందని తెలిపారు.
- అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. గత 5 ఏళ్లలో ప్రభుత్వ విధానాల కారణంగా సాగు భారంగా మారిపోయిందని సిఎం అన్నారు. దేశంలో ఎక్కువ అప్పులు ఉండే రైతులు ఎవరంటే మన రైతన్నలే అనే పరిస్థితి వచ్చిందని సిఎం వ్యాఖ్యానించారు. ప్రభుత్వ సబ్సిడీలు, పాలసీల ద్వారా సాగుఖర్చులు తగ్గాలని సిఎం అన్నారు. గతంలో క్రమం తప్పకుండా సాయిల్ టెస్ట్ లు నిర్వహించి, రైతులకు పోషకాలు అంది%శీ%చే వాళ్లమని అన్నారు. అలాగే సీమ వంటి కరువు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున డ్రిప్ సబ్సిడీలు ఇచ్చామని..ఇలా రైతులకు మంచి చేసే అన్ని పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిందని సిఎం అన్నారు. ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేశారని..కనీసం గేట్లకు గ్రీజు కూడా రాయలేదని అన్నారు. ఈ మొత్తం పరిస్థితి మారాలని,ప్రాజెక్టుల నిర్వహణ, నీటి నిర్వహణలో మళ్లీ ఉత్తమ విధానాలు అమలు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. నాడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీరో బడ్జెట్ నాచురల్ ఫార్మింగ్ ను మూలనపడేశారని...మళ్లీ రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలని సిఎం సూచించారు.డ్రోన్లతో పురుగు మందుల పిచికారీ పై అధ్యయనం చేయాలని...రైతులకు వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే పంటలకు అధికంగా పురుగు మందులు కొట్టే విధానాలకు స్వస్తి పలకాలని....ఏ తెగులుకు ఏ మందు కొట్టాలి అనే విషయంలో అధికారులు రైతులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పంట కాలువల్లో 5 ఏళ్ల కాలంలో పూడిక కూడా తీయని దుస్థితి నెలకొందని.....అన్ని పంట కాలువల్లో గుర్రపుడెక్క తొలగించాలని ఆదేశించారు. కృష్ణా నదీ నీటిని రాయలసీమకు ఎక్కువ ఉపయోగించి.....వృధాగా పోయే గోదావరి వరద నీటిని సద్వినియోగం చేసుకుని కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వాలని సిఎం అధికారులకు సూచించారు. మళ్లీ పాత విధానంలో క్రాప్ ఇన్స్యూరెన్స్ తీసుకురావాలని అధికారులకు సూచించారు. రైతు భాగస్వామ్యంతో ఇక పంటల బీమా విధానం కొనసాగుతుందని చంద్రబాబు చెప్పారు. గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఆక్వాలో 29 శాతం గ్రోత్ తీసుకువస్తే...వైసీపీ ప్రభుత్వంలో అది 13 శాతానికి తగ్గిపోయిందని సిఎం అన్నారు. అలాగే హార్టికల్చర్ లో 17 శాతం వృద్ధి ఉంటే...గత పాలకుల అసమర్థత వల్ల అది కూడా తగ్గిపోయిందని ముఖ్యమంత్రి అన్నారు. అక్వా, హార్టికల్చర్ కు ప్రభుత్వంలో ఇక మరింత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. తీవ్ర నష్టాల్లో ఉన్న రైతులకు మళ్లీ భరోసా కల్పించేలా అధికారులు పనిచేయాలని సిఎం అన్నారు. ఐఏఎస్ అధికారులు సైతం సచివాలయం నుంచి పొలాలకు వెళ్లాలని...రైతులతో నేరుగా మాట్లాడాలని అన్నారు. అన్నదాతలకు అవసరం అయిన సూచనలు చేసి కొత్త సాగువిధానాలపై వారికి అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. ఈ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులుపాల్గొన్నారు

## ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ... ప్రతి సమస్యను ఆసాంతం వింటూ...

- పిఠాపురంలో క్షేత్ర స్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు
- ప్రతి గ్రామంలో పర్యటిస్తా.. ప్రతి సమస్య పరిష్కరిస్తానని హామీ

ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు తన సొంత నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటనలకు బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రత్యక్షంగా నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉప్పాడ తీర ప్రాంత సమస్యను తెలుసుకునేందుకు అధికారులతో కలిసి వెళ్తూ మార్గమధ్యంలో గ్రామ గ్రామాన ప్రజలతో మమేకం అయ్యారు. వారు చెప్పిన సమస్యలు విన్నారు. వినతులు స్వీకరించారు. త్వరలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిన్న మొన్నటి వరకు తనకు కేటాయించిన శాఖల పని తీరుపై ఉన్నత స్థాయి అధికారులతో వరుస సమీక్షల్లో అధ్యయనం చేసిన పవన్ కళ్యాణ్ గారు, ఇప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన మొదలుపెట్టారు. తనకు కేటాయించిన గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాశాఖ పరిధిలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, తాగు నీటి శుద్ధి ప్లాంటుల పని తీరుని స్వయంగా పరిశీంచారు. ఉప్పాడ తీరానికి శ్రీ పవన్ కళ్యాణ్ వస్తున్నారన్న వార్త తెలియడంతో పిఠాపురం ఉప్పాడ మధ్య ఆయన్ని కలిసేందుకు, తమ సమస్యలు చెప్పుకొనేందుకు ప్రజలు రహదారుల వెంట బారులు తీరారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మార్గమధ్యంలో తన కోసం వేచి ఉన్న ప్రతి ఒక్కరి దగ్గర వాహనాన్ని ఆపి వారి వద్దకు వెళ్లి మరీ పలకరించారు. ప్రజలు తమ గ్రామాల్లో సమస్యలు చెప్పుకోగా వాటిని ఆసాంతం విని, వాటి పరిష్కారానికి భరోసా ఇచ్చారు. త్వరలో పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిఠాపురం, నవకంద్రవాడ, వాకతిప్ప, యు.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

శాసనసభ్యుడిగా గెలిచిన పవన్ కళ్యాణ్ ని అభినందించేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ధన్యవాదాలు తెలిపారు. వాకతిప్ప ఎస్సీ కాలనీ వాసులు తమ కాలనీ సందర్శించాలని కోరగా కాలనీలోనికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ కాలనీకి తాగునీటి సమస్య ఉందని, నీరు కొనుక్కుని తాగాల్సి వస్తుందని అక్కడ నివసిస్తున్న ప్రజలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఎదుట వాపోయారు.

- నాగులాపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పరిశీలన

ఇక తన పరిధిలోని శాఖల క్షేత్ర స్థాయి పనితీరుపై అధ్యయనంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గం, నాగులాపల్లి వద్ద సూరప్ప చెరువు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరిశీలించారు. 100 శాతం ప్రతి ఇంటికీ తాగునీరు అందించే లక్ష్యం దిశగా కార్యచరణలో భాగంగా ఆ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు. నాబార్డు నిధులతో 22 ఎకరాల్లో ఉన్న ఈ ట్యాంకు, తాగునీటి శుద్ధి ప్లాంటు ద్వారా యు.కొత్తపల్లి మండల పరిధిలోని 54 గ్రామాలకు శుద్ధి చేసిన నీరు అందిస్తున్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, తాగు నీటిని శుభ్రపరిచే విధానం, శుద్ధి చేసిన నీటిని నిల్వ ఉంచే ట్యాంకు, నీటి స్వచ్ఛత పరీక్షలు జరిపే పరిశోధనా కేంద్రాలను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంఛార్జ్ ఎస్.ఈ. శ్రీ ఎన్.వి.వి. సత్యనారాయణ ట్యాంకు విస్తరణ అవసరాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తెలిపారు. పెరిగిన నీటి అవసరాలకు తగ్గట్టు ట్యాంకు విస్తరణకు రూ. 12 కోట్ల మేర నిధులు అవసరం అవుతాయని, సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. జల్ జీవన్ మిషన్ నిధుల గురించి ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆరా తీశారు. కొండెవరం గ్రామ పరిసరాల్లో ఓ బాలుడు జనసేన జెండా ఊపుతూ అభివాదం చేస్తుంటే - కాన్వాయ్ నిలిపి ఆ బాలుడిని పలకరించారు. కాన్వాయ్ నిలిపి చిన్నారిని పలకరించడం గ్రామస్తులనుతిబ్బురపరచింది.

## ఉప్పాడ సముద్రపు కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

- సమస్యకు శాస్త్రీయ పరిష్కారం వెతకండి
- ఉప్పాడ తీర ప్రాంతాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు
- మారిటైం బోర్డు, కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వశాఖ అధికారులతో కలసి తీర ప్రాంతంలో పర్యటన

పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవెర్చే పనిని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మొదలుపెట్టారు. ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడే క్రమంలో కార్యచరణకు దిగారు. బుధవారం ఉప్పాడ తీరంతో సముద్రపు కోతకు గురయిన ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ మారీ టైమ్ బోర్డు, కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వ శాఖ(ఎర్త్ సైన్స్ మినిస్ట్రి) అధికారులు, రెవెన్యూ అధికారులతో చర్చించారు. సముద్రపు కోతకు గల కారణాలు, నివారణోపాయాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది? దీనికి గల కారణాలు, తీరాన్ని కోతకు గురి కాకుండా చేయాల్సిన మార్గాలు అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, దీనిపై శాస్త్రీయంగా సర్వే నిర్వహించి పనులు మొదలు పెడదామని చెప్పారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

ఉప్పాడ గ్రామ తీర ప్రాంతంలో మొత్తం 84 ఎకరాల విస్తీర్ణంతో భూమి సముద్రంలో కలిసిపోయిందని జిల్లా సర్వేయర్ శ్రీ లక్ష్మీ నారాయణ తెలిపారు. 60 ఎకరాలు కోతకు గురయ్యాక సర్వే ప్రారంభించినట్టు, సర్వే ప్రారంభించిన తర్వాత మరో 20 ఎకరాలు సముద్రంలోకి వెళ్లిపోయిన విషయాన్ని వివరించారు. మొత్తం యు.కొత్తపల్లి మండల పరిధిలోని 8 తీర ప్రాంత గ్రామాల్లో 1360 ఎకరాలు కోతకు గురైన విషయాన్ని తెలుసుకుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చెన్నై నుంచి ఉప్పాడ తీర ప్రాంత కోతపై పరిశోధన జరిపేందుకు వచ్చిన కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వశాఖ అధికారులు, మారిటైం బోర్డు అధికారులను సముద్రపు కోతపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ షణ్మోహన్ సగిలి, ఎంపీ శ్రీ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ శ్రీ వర్మ, జనసేన సమన్వయకర్త శ్రీ మరెడ్డి శ్రీనివాస్, బీజేపీ ఇంఛార్జ్ శ్రీ కృష్ణంరాజు, జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- పూల వర్షంతో స్వాగతించిన ఉప్పాడ ప్రజలు

ఉప్పాడ తీర ప్రాంత కోత సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అధికారులతో కలసి అధ్యయనానికి వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఉప్పాడ గ్రామ ప్రజలు, తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. మత్స్యకార మహిళలు పూల వర్షం కురిపించి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

BUY / SELL CAPITAL AMARAVATI CRD LPS PLOTS 9440662699

## అది శ్వేతపత్రం కాదు.. పచ్చపత్రం

వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై నిందల పత్రం
సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ధ్వజం
శ్వేతపత్రం పేరుతో వైయస్ఆర్‌సీపీపై చంద్రబాబు నిరాధార ఆరోపణలు
అమరావతి ప్లాన్ నాది, విజన్ నాది అన్న చంద్రబాబు ఎందుకు నిర్మించలేదు?
టీడీపీ హయాంలో అమరావతికి ఖర్చు చేసింది కేవలం 5 వేల కోట్లే
రాజధాని ప్రకటనకు ముందే టీడీపీ నేతల 4 వేల ఎకరాల భూపందేరం వాస్తవం కాదా?
రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలి
బాబు చేసిన అప్పులను తీరుస్తూ అమరావతి అభివృద్ధి చేసింది వైయస్ఆర్ సీపీ ప్రభుత్వమే
సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం, లైట్లు వేసింది మా ప్రభుత్వమే
ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్, అంగన్వాడీ సెంటర్లు, స్కూళ్లు, వెల్నెస్ హెల్త్ సెంటర్లు, రోడ్లు నిర్మించాం
వెస్టర్న్ బైపాస్‌ను చంద్రబాబు అడ్డుకున్నారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో నిర్మాణం పూర్తికావొచ్చింది. ఇది వాస్తవం కాదా?
అమరావతి ప్రాంతానికి ఇతర ప్రాంతాలతో ఈ వెస్టర్న్ బైపాస్ ద్వారా అనుసంధానం జరిగింది వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోకాదా?
అమరావతి సాకుతో విజయవాడ, గుంటూరు సహా ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లోని పట్టణాలను నిర్లక్ష్యం చేయడ వాస్తవం కాదా?
వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే విజయవాడ నగరం అభివృద్ధి చెందలేదా?
మీరు అసంపూర్తిగా వదిలేసిన ఫ్లైఓవర్లను పూర్తిచేసి, మరోదాన్ని కొత్తగా నిర్మించలేదా?
కృష్ణా నది రిటైనింగ్ వాల్ పూర్తిచేసింది మా ప్రభుత్వమే కదా?
అమరావతిలో పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాల గురించి చంద్రబాబు ఎందుకు మాట్లాడరు?
వాస్తవాలు దాచి ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని చంద్రబాబుకు హితవు

తాడేపల్లి: రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసినది శ్వేతపత్రం కాదని, అది పచ్చపత్రం, వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం మీద నీలాపనిందలు వేసే పత్రం అని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నిరాధార ఆరోపణలతో అభియోగాలు మోపుతూ 5 ఏళ్ల కాలంలో వైఎస్ఆర్‌సీపీ అమరావతి నిర్మాణాన్ని అడ్డుకుందంటూ అసత్య పత్రం విడుదల చేశారని మండిపడ్డారు. తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

### అమరావతిపై బాబు ఎందుకు ఖర్చు చేయలేదు?

అమరావతిపై చంద్రబాబు ప్రజెంటేషన్ ఆధారాలు లేకుండా రాజకీయ కోణంలో సాగిందని ఆదిమూలపు సురేష్ అన్నారు. గత 5 సంవత్సరాల్లో ముఖ్యమంత్రిగా పని చేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో అమరావతిలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆక్షేపించారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో 5 ఏళ్ల కాలంలో అనేక నిర్మాణాలు చేశామన్నారు. ఒక ప్లాన్ ప్రకారం అమరావతి స్మార్ట్ సిటీ, కోర్ క్యాపిటల్, ఆలిండియా సర్వీసెస్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణం, రోడ్లు.. ఇవన్నీ ముందుకు తీసుకెళ్లామని స్పష్టం చేశారు. టీడీపీ ప్రభుత్వం తీర్చకుండా పోయిన అప్పులు, బకాయిలు తీర్చే కార్యక్రమం చేశామన్నారు. ఈ ప్లాన్ నాది, ఈ విజన్ నాది అని చెప్పిన చంద్రబాబు.. అమరావతి పూర్తి చేయడానికి ఎందుకు పరిపూర్ణంగా నిధులు ఖర్చు పెట్టలేదని సురేష్ ప్రశ్నించారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ పై ఆధారాలతో చూపించామన్నారు. చంద్రబాబు పదే పదే సంపద సృష్టిస్తానంటున్నారని, అందరికా, కొందరికే సృష్టిస్తారా? ఇది అందరి రాజధానా? కొందరికేనా అని నిలదీశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, అధికార వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానుల విధానాన్ని ప్రకటించి, అందులో అమరావతికూడా భాగం చేసి అభివృద్ధి దిశగా అడుగులేశామన్నారు.

### కొత్త ఎస్టిమేషన్లతో బాబు మాయాజాలం

మళ్లీ కొత్తగా రూ.54 వేల కోట్లతో ఎస్టిమేషన్ ను చంద్రబాబు తాజాగా తీసుకొచ్చారని సురేష్ తెలిపారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా నీతి ఆయోగ్ కు రూ.1.09 లక్షల కోట్లతో ఎస్టిమేట్ తయారు చేసి గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్ నిర్మాణం చేస్తామని చెప్పారన్నారు. అప్పటికి లక్ష కోట్లుపైనే అని, ఇది ఇవ్వాల్టికి మరింత పెరిగిందని, రానురాను పెరుగుతూ పోతుందన్నారు. రాష్ట్రంలో ఒకచోటే ఇంత డబ్బు పెట్టలేమని తాము చెప్పాని, అమరావతి అభివృద్ధితోపాటు, ఇతర ప్రాంతాల అభివృద్ధినీ ఆకాంక్షించామన్నారు. ఆదిశగా తాము ముందుకు అడుగులేశామన్నారు. కాని ఆ ఐదేళ్లలో చంద్రబాబు ఏమీ చేయలేకపోయారన్నారు. రాజధానిలో భూములు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ, ల్యాండ్ పూలింగ్ లో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేకపోయారన్నారు. దీనిపై చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. రోడ్లు, వాటర్ సప్లయ్, మౌలిక సదుపాయాలను డెవలప్ చేయలేకపోయారని, పేపర్ పైన రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రైతులు చేసుకోబోమని చెప్పారన్నారు. రాజధాని కడతానన్న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చివరకు రైతులకు ప్లాట్లు కూడా ఇవ్వలేకపోతే ఆ తప్పు ఎవరిదని ప్రశ్నించారు. ఇది ఎవరి చేతగాని తనం, ఎవరిని నిందిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రజెంటేషన్ లో రూ.51,687 కోట్లతో ఎస్టిమేట్లు వేసి ఇంత కావాల్సి వస్తుందని చెప్పారన్నారు. ఇది ఎక్కడి నుంచి వస్తుంది? ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్న దానిపై మౌనం దాల్చారన్నారు. రాజధాని ప్రాంతంలో నేటి పరిస్థితికి పూర్తిగా బాధ్యత వహించాల్సింది పూర్తిగా టీడీపీనే అన్నారు.

### అప్పుల భారం మోపిన చంద్రబాబు

అమరావతి తాము నిర్మిస్తామని లక్ష కోట్లు ఎస్టిమేషన్ వేసి రూ.50 వేల కోట్ల డీపీఆర్ లు తయారు చేసి చివరకు వాళ్లు ఖర్చు చేసింది 4900 కోట్ల వరకు ఖర్చు చేశారని, 2 వేల కోట్లు అందులో బకాయిలు పెట్టారని గుర్తు చేశారు. హడ్ కో నుంచి మాస్టర్ ప్లాన్, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పి రూ.1151.59 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి ఏడాదికి రీపేమెంట్ రూ.100 కోట్లు తమ ప్రభుత్వం కట్టిందని సురేష్ గుర్తు చేశారు. అమరావతి బాండ్స్ అమ్మేసి మరో రూ.2 వేల కోట్లు తీసుకొచ్చారని, మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి అని పేర్కొన్నారన్నారు. కానీ ఎలాంటి సదుపాయాలు కల్పించారో అందరూ చూశారన్నారు. దీనికి రీపేమెంట్ దాదాపు రూ.286 కోట్లు అన్నారు. కన్సార్షియం ఆఫ్ బ్యాంక్స్.. యూబీఐ, ఐబీ, బీఓబీ 3 బ్యాంకుల నుంచి సుమారు రూ.1955 కోట్లలోన్లు తీసుకున్నారన్నారు. ఇవన్నీ కలిపి సుమారు 5 వేల కోట్లు అప్పులు తెచ్చారని, దానికి రీపేమెంట్ తమ ప్రభుత్వంలోనే కట్టామని స్పష్టం చేశారు.

### టీడీపీ నేతల భూముల కొనుగోలు నిజం కాదా?

2014 జూన్ 1 నుంచి 2014 డిసెంబర్ దాకా రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని ప్రకటన జరిగేంత వరకు ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని వాడుకుని పెద్ద ఎత్తున భూముల కొనుగోళ్లు జరిగాయా? లేదా? అని ప్రశ్నించారు. గుంటూరు జిల్లాలోని తుళ్లూరు, అమరావతి, తాడికొండ, పెదకూరపాడు, మంగళగిరి, పెదకాకాని, తాడేపల్లి, కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనమలూరు, విజయవాడ రూరల్, చందర్లపాడు మండలాల్లో భూముల లావాదేవీలు జరిగాయని, ఇది వాస్తవమా? కాదా? అని ప్రశ్నించారు. 2014 జూన్ నుంచి డిసెంబర్ వరకు గుంటూరు జిల్లాలో రాజధాని, దాని చుట్టు పక్కల ప్రాంతాల్లో 2279.91 ఎకరాల భూములు కొనుగోలు జరిగాయన్నారు. అదీ రాజధాని రాకముందే జరిగాయన్నారు. కృష్ణా జిల్లాలో 1790 ఎకరాలు, 2014 జూన్ లో 530.69 ఎకరాలు, జూలైలో 685.34 ఎకరాలు, ఆగస్టులో 353.03 ఎకరాలు, సెప్టెంబర్ లో 567.26 ఎకరాలు, అక్టోబర్ లో 564.91 ఎకరాలు, నవంబర్ లో 836.81 ఎకరాలు, డిసెంబర్ లో 531.90 ఎకరాలు.. ఇలా అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం సుమారు 4069.95 ఎకరాలు కొనుగోలు చేశారని, ఇది వాస్తవమా? కాదా? అని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీ నేతల పేర్లతో కొన్న భూములపై విచారణ జరుగుతోందని, శ్వేతపత్రంలో ఇవన్నీ చెప్పి ఉంటే బాగుండేదన్నారు.

### అమరావతిపై మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఇదీ..

రాజధానిలో సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తి చేయలేదని, కరకట్ట వద్ద రోడ్డు విస్తరణ జరగలేదని, చివరకు సీడ్ యాక్సిస్ రోడ్డు మీద లైట్లు కూడా వేయకుండా చంద్రబాబు అప్పుడు వెళ్లారన్నారు. ఆ లైట్లు తమ ప్రభుత్వంలో వేసి సుమారు రూ.10 కోట్లు వెచ్చించి పూర్తి చేశామన్నారు. అయితే, చంద్రబాబు ప్రమాణ స్వీకారం రోజు ఈనాడులో ఫొటో వేసి కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి రోడ్లు ధగధగ లాడుతున్నాయని చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. గత 5 సంవత్సరాల కాలంలో జ్యుడీషియరీ కాంప్లెక్స్ వద్ద అదనంగా హైకోర్టు భవనాన్ని నిర్మించామన్నారు. సుమారు రూ.46 కోట్లతో హైకోర్టు అదనపు భవనాలను నిర్మించామన్నారు. చంద్రబాబు సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని చెప్పినా పోరాడి ఆర్5 జోన్ ను క్రియేట్ చేసి సుమారు 1400 ఎకరాల భూమిని ఒక్కొక్కరికి ఒక సెంటు చొప్పున 51,392 మందికి వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలిచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఇది శ్వేతపత్రంలో లేదన్నారు. ఆలిండియా సర్వీస్ అధికారులు, ఎమ్మెల్యే క్వార్టర్స్ పనులు కూడా పూర్తి దశలో ఉన్నాయన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్లాటానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699


# ఓజీ.. సినిమా షూటింగ్స్‌పై క్లారిటీ ఇచ్చిన పవన్ కళ్యాణ్..

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తనను బంపర్ మెజారిటీతో గెలిపించిన పిఠాపురం నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తొలిసారి వెళ్లారు. బుధవారం సాయంత్రం అక్కడ జరిగిన 'వారాహి బహిరంగ సభ'లో ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. మరీ ముఖ్యంగా తన అభిమానులు 'ఓజీ ఓజీ' అని అరుస్తుంటే.. తను అంగీకరించిన సినిమాల షూటింగ్స్ గురించి పవన్ కళ్యాణ్ ఈ సభలో క్లారిటీ ఇచ్చారు. సినిమా షూటింగ్స్ గురించి డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..




**"ఓజీనా.. సినిమాలు చేసే టైమ్ ఉందంటారా?** ఎలాగూ మాట ఇచ్చాం కాబట్టి.. ముందు ఒక మూడు నెలలు మీకోసం (ప్రజలు) వర్క్ చేయాలి. కనీసం రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదు అని తిట్టుకోకూడదు కదా. గ్రామాలకు కొత్త రోడ్లు కంటే ముందు ఉన్న గుంతలైనా పూడ్చాలి. మళ్లీ నన్ను తిట్టుకోకూడదు కదా.. మిమ్మల్ని ఎన్నుకుంటే మీరు వెళ్లి ఓజీ ఓజీ ఏంటి అని క్యాజీ అంటే నేనేం చెప్పను. ఆ భయంతోనే.. నిర్మాతలకు కూడా చెప్పాను. కాస్త నన్ను క్షమించాలి అని. మా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కాస్త సేవ చేసుకుని.. కుదిరినప్పుడల్లా ఒక రెండు రోజులో, మూడు రోజులో షూటింగ్ చేస్తాను.. ఎక్కడా పనికి అంతరాయం రాకుండా అని చెప్పాను. ఓజీ చూద్దురుగానీ.. బాగుంటుంది" అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

**ఓజీ విషయానికి వస్తే.. గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇతివృత్తంగా** రూపొందుతున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకుడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డి.వి.వి దానయ్య నిర్మిస్తున్నారు. ఇందులో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఇమ్రాన్ హాస్మీ, అర్జున్ దాస్, ప్రకాష్‌రాజ్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్, అజయ్‌ఘోష్ తదితరులు ఇతర పాత్రలలో నటిస్తున్నా. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా చాలా మేరకు షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. పవన్ కళ్యాణ్ డేట్స్ ఇస్తే.. శరవేగంగా పూర్తి చేయడానికి దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

rajadhanivartalu.com

# విద్యా వ్యవస్థ అతలాకుతలం

మాకవరంపాలెం మండలంలోని వెంకియ్యపాలెం ప్రా థమిక పాఠశాలలో ఇద్దరు విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తం

పాఠశాలల విలీన ప్రక్రియతో చదువుకు కొందరు విద్యార్థులు దూరం

మరికొందరు ప్రైవేటు స్కూళ్లలో చేరిక

చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్,** అనకాపల్లి: గత వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో జిల్లా విద్యాశాఖలో అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ పాఠశాలల విలీనంతో కొందరు విద్యార్థులు చదువుకు దూరం కాగా, మరికొందరు ప్రైవేటు పాఠశాలల్లో చేరిపోయారు. దీని వల్ల ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య బాగా తగ్గింది. మాకవరంపాలెం మండలంలోని వెంకియ్యపాలెం ప్రా థమిక పాఠశాలలో ఐదు తరగతులకు గాను ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. చాలా పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

గత వైసీపీ ప్రభుత్వం 2020-21లో ఉపాధ్యాయుల సన్నద్ధత, విద్యార్థుల సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకోకుండా ఒకటో తరగతి నుంచి 6వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియా స్కూల్స్‌గా మార్చేసిన సంగతి తెలిసిందే. రెండేళ్ల కిందట జీవో నంబర్ 117ను తీసుకొచ్చి ప్రాథమిక పాఠశాలలను సమీపంలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోయింది. విలీన ప్రక్రియ కారణంగా పలు చోట్ల పాఠశాలలు మూతపడడంతో విద్యార్థులు సమీపంలో ప్రైవేటు పాఠశాలల్లో చేరారు.

పాఠశాలల విలీనంతో అవస్థలు

ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5 తరగతులను మూడు కిలో మీటర్ల పరి ధిలోని ఉన్నత పాఠశాలల్లో కలిపారు. దీని వల్ల అనేక ప్రాథమిక పాఠశాలల్లో 1, 2 తరగతుల విద్యార్థులు 20 మందిలోపే ఉంటున్నారు. దీంతో పలు పాఠశాలల్లో కొద్దిమంది విద్యార్థులకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు ఉంటున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులు సుముఖత చూపడం లేదు. వైసీపీ ప్రభుత్వం గతంలో తీసుకున్న అనేక స్పష్టత లేని నిర్ణయాలతో విద్యా వ్యవస్థలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయి. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో ఐటీ, విద్యాశాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్ ఇప్పుడిప్పుడే విద్యాశాఖలో అధ్వాన పరిస్థితులను చక్కదిద్దే చర్యలు చేపడుతున్నారు. విలీన ప్రక్రియతో జరిగిన నష్టాన్ని పూరించే దిశగా అడుగులు వేస్తున్నారు. జిల్లాలో గత ఏడాది 24 మండలాల్లో 222 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సమీపంలో ఉన్న ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసింది. దీంబతో 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2.21 లక్షల మంది ఉండగా, ఈ సంఖ్య 2023-24 నాటికి 2.19 లక్షలకు పడిపోయింది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో కేవలం 2.16 లక్షల మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. అంటే గత రెండు విద్యా సంవత్సరాల్లో జిల్లాలో ఐదు వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. బూట్లు, దుస్తులు, బ్యాగులు, పుస్తకాలు ఇస్తున్నా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య ప్రతి ఏడాది తగ్గుముఖం పడుతూనే ఉంది. విలీన ప్రక్రియ వల్ల ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు దూరమవుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు మొర పెట్టుకున్నా గత వైసీపీ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. అనకాపల్లి మండలం మామిడిపాలెం ప్రాథమిక పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో 245 మంది విద్యార్థులు ఉండేవారు. 3,4, 5 తరగతులు విలీనం చేయడంతో 1, 2 తరగతుల్లో కేవలం 11 మంది మాత్రమే విద్యార్థులు మిగిలారు. వీరికి ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఇద్దరు ఉపా ధ్యాయులు ఉన్నారు. అదే విధంగా సుందరయ్యపేట పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్య కంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ రెండు పాఠశాలల్లోనే కాదు, జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో పాఠశాల విలీన ప్రక్రియ కారణంగా 20 మంది లోపు విద్యార్థులున్న పాఠశాలు అనేకం ఉన్నాయి.

అయితే జిల్లా విద్యాశాఖాధికారులు వివరాలు వెల్లడించకుండా గోప్యత పాటిస్తున్నారు.

## ఆగస్టు 30న పొట్టి శ్రీరాములు కాలేజీలో జాతీయ హ్యాకథాన్

పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి లోకేశ్

ఆగస్టు 30న పొట్టి శ్రీరాములు కాలేజీలో జాతీయ హ్యాకథాన్

వన్‌టౌన్: పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కాలేజీలో ఈ ఏడాది ఆగస్టు 30న జాతీయ స్థాయి హ్యాకథాన్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విద్యాశాఖ, ఐటీ, మానవవనరులశాఖ మంత్రి లోకేశ్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ ప్రాక్టికల్ లెర్నింగ్‌ను ప్రోత్సహించడాన్ని మంత్రి అభినందించారు. ఇంజనీరింగ్, డిప్లొమో, ఆర్ట్స్, సైన్స్, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్, మెడిసిన్, ఫార్మసీ విద్యార్థులను హ్యాకథాన్‌కు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan